మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 83 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

సోమవారం 17 జూన్ 2024

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**- ముస్లింలకు సీఎం రేవంత్ బక్రీద్ శుభాకాంక్షలు**



హైదరాబాద్, (ప్రజా మంటలు): త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు రేపు ఈ పండుగ జరుపుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు.



## కృష్ణా జలాల పంపిణీపై ముందడుగు..

- కృష్ణా జలాల్లో సమానవాటా కోసం పోరాడుతాం
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- శ్రీశైలం-సాగర్ కాంపోనెంట్‌ను బోర్డుకు అప్పగించేది లేదు
- సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి
- జలసౌధలో నీటిపారుదల శాఖపై సమీలో మంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, (ప్రజా మంటలు):
కృష్ణా జాలాల విషయంలో తీర్పు వచ్చే వరకు 50:50 వాటా వచ్చే వరకు ప్రయత్నించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ క్రమంలో తెలంగాణకు ఈ జలాల వాటాలో చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ చేశారు. ఆ దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు, అధికారులకు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుప్రీంకోర్టు, ట్రైబ్యునళ్లలో ఉన్న అంశాలపై మంత్రి హైదరాబాద్ జలసౌధలో సమీక్ష నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు వైద్యనాథన్, రవీందర్ రావు, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు, ఇంజినీర్లతో సమావేశమై సంబంధిత అంశాలపై చర్చించారు.కృష్ణా నది జలవివాదాల రెండో ట్రైబ్యునల్, సుప్రీంకోర్టులో ఉన్న వివిధ అంశాల పరిస్థితి, ముందుకెళ్లాల్సిన మార్గాలను సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వివరించారు. 2015లో ఏపీతో కృష్ణా జలాల విషయంలో కేవలం ఆ ఏడాదికి మాత్రమే అడ్ హక్ పద్ధతిన అంగీకారం కుదిరినట్లు చెప్పారు. ఈ క్రమంలో కృష్ణా జలాల్లో తగిన వాటా కోసం ట్రైబ్యునల్ ముందు ప్రయత్నించాలని మిగతా 2లో..



## ఢిల్లీలో తీవ్రమైన నీటి కొరత..

**నీటి కోసం అల్లాడుతున్న జనం**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
దేశానికి రాజధాని. యావత్ భారతదేశ పాలనకు ముఖ్య కేంద్రం. అయినా ఏం లాభం. కనీస అవసరమైన నీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి. గత 15రోజులుగా ఇదే పరిస్థితి. మిగతా 2లో..

## కమిషన్‌ను కించపరుస్తారా!

- కమిషన్ ముందుకు రండి
- నిర్దోషిత్వాన్ని నిరూపించుకోండి
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో విచారణ అధికారి జస్టిస్ నరసింహారెడ్డికి మాజీ సిఎం కేసీఆర్ భయపడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ విచారణకు మిగతా 2లో..

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**- స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు**



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తరలించిన గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శంషాబాద్ ప్రాంతాల్లో ప్రతి శనివారం జరిగే పార్టీలపై ఎక్సైజ్ పోలీసులతో డీటిఎఫ్ ఫోర్స్ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాల్లో భాగంగా రూ.7 లక్షల విలువైన మిగతా 2లో..

## ఈవీఎం హ్యాకింగ్‌లపై కాంగ్రెస్ అనుమానాలు

**- ఓటింగ్ యంత్రాలు బ్లాక్ బాక్సులవంటివే.. - రాహుల్ గాంధీ**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మరోసారి ఆరోపణలు ఊపందుకున్నాయి. అమెరికాలో ఇఒఎలు హ్యాకింగ్‌కు గురయ్యాయంటూ టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేయగా మన దేశంలో కాంగ్రెస్ నేతలు ఆయనతో గొంతు కలిపారు. ఈ ఆరోపణలను కొట్టిపారేసిన బీజేపీ నేతలు భారత్‌లో ఈవీఎంలను హ్యాకింగ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. పోలింగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు హ్యాకింగ్‌కు గురవుతున్నాయంటూ టెస్లా, స్పేస్‌ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలు తీవ్రదుమారం రేపుతున్నాయి. అమెరికా నియంత్రణలోని ప్యూర్టోరికోలో ఇటీవల జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఇఒఎలపై ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఇఒఎలను తొలగిస్తే హ్యాకింగ్‌ను నివారించొచ్చని ఆయన సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తొలగించాలన్న మస్క్, వీటిని వ్యక్తులు లేదా ఏఐ సాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇది దేశానికి నష్టాన్ని కలిగిస్తుందని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ సమీప బంధువు రాబర్ట్ ఎఫ్?.కెన్నెడీ జూనియర్ కూడా ప్యూర్టో రికోలో నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో ఇఒఎల అవకతవకలు జరిగాయని తెలిపారు. పేపర్ ట్రయిల్ ఉండడం వల్లే సమస్యను గుర్తించగలిగామని, లేదంటే ఏం జరిగేదోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను నివారించడానికి పేపర్ బ్యాలెట్లను తిరిగి తీసుకురావాలని, అలా చేస్తే ప్రతి ఓటు లెక్కించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ వ్యాఖ్యలతో మన దేశంలోని విపక్షాలు గొంతు కలుపుతున్నాయి. భారత్‌లో ఇఒఎలు మిగతా 2లో..


## తెలంగాణలో ఐదురోజులు వానలు..

**- ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. అలాగే, ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ,



## ప్రజా నాడి




## డ్రగ్స్, గంజాయి వల్లే ఘాతుకాలు



- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వం
- కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి సీతక్క
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష
- డ్రగ్స్ రహిత తెలంగాణే సీఎం లక్ష్యం
- తక్షణ సహాయంగా రెండున్నర లక్షలు
- మిల్లు యాజమాన్యం నుంచి మరో ఐదు లక్షలు
- ఇందిరమ్మ ఇల్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగం

పెద్దపల్లి (ప్రజా మంటలు):
పెద్దపల్లి జిల్లాలో ఓ రైస్ మిల్లులో అత్యాచారానికి, హత్యకు గురైనా బాలిక కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఓదార్చారు. బాలికపై ఆఘాయిత్యానికి పాల్పడిన నేరస్తుడిని గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరలోనే కఠినమైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటుందని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేస్తామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ సింగ్ ఠాకూర్ లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు పురోగతి వివరాలను తెలుసుకున్నారు. డ్రగ్స్, గంజాయి మత్తులోనే ఇలాంటి ఘాతుకాలు జరుగున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు మంత్రి సీతక్క. గంజాయి మత్తులో విచక్షణ కోల్పోయి.. పడుకున్న పాపను ఎత్తుకపోయి రేప్ చేసి చంపడం కలచి వేసిందన్నారు. హైదరాబాద్ లో సింగరేణి కాలనీలో గతంలో చిన్నారిని రేప్ చేసి చంపేసిన ఘటనకూ గంజాయి, మత్తు పదార్ధాలే కారణమన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడల్లా పిల్లలను ఏలా కాపాడు కోవాలనే బాధ కలుగుతుందన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పథర్థాల కారణంగా దుర్మార్గాలు పెరుగుతున్నాయన్నారు. అందుకే తెలంగాణలో డ్రగ్స్, గంజాయి లేకుండా చేసేందుకు తమ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని గుర్తు చేసారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# కృష్ణా జలాల పంపిణీపై ముందడుగు..



మంత్రి ఉత్తమ్ తెలిపారు. తీర్పు వచ్చే వరకు కృష్ణా జలాల్లో 50:50 వాటా కోసం ప్రయత్నించాలని నిర్ణయించారు. అయితే సుప్రీంకోర్టు ముందున్న ట్రైబ్యునల్ అవార్డు అంశాన్ని మహారాష్ట్ర, కర్ణాటకతో చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మేలని వైద్యనాథన్ సూచించారు. ఈ ప్రతిపాదనకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆమోదం తెలిపారు. అయితే శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదని మంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో వాటా, ప్రజల ప్రయోజనాల కోసం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని చెప్పారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులకు, సీనియర్ న్యాయవాదులకు సూచించారు. కృష్ణా జలాల విషయంలో విభజన జరిగిన తర్వాత నుంచి ఇప్పటివరకు కూడా ఎలాంటి స్పష్టత రాలేదని తెలిపారు.

## ఎస్.ఎస్.సి. రివెరిఫికేషన్‌లో జగిత్యాల విద్యార్థికి పెరిగిన మార్కులు

జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):



సూర్య గ్లోబల్ విద్యార్థికి రీ వెరిఫికేషన్ లో 10 జీపీఏ ఎస్.ఎస్.సి. పరీక్ష పేపర్ల రి వెరిఫికేషన్ లో జగిత్యాల విద్యార్థికి మార్కులు పెరిగి 10 జీపీఏ సాధించాడు. జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ స్కూల్ విద్యార్థి నవ్వ రాజ్ కుమార్ కు ఎస్ఎస్సి ఫలితాలలో సైన్స్ సబ్జెక్టులో 9 జిపిఏ రాగా ఆ విద్యార్థికి ఓవరాల్ గా 9.8 జీపీయే రాగా, అయితే తాను పరీక్ష బాగానే రాశానని భావించిన విద్యార్థి రీ వెరిఫికేషన్ చేయించారు. దీంతో విద్యార్థి సైన్స్ పేపర్ ను రివెరిఫికేషన్ చేయాగా 1 మార్కు పెరిగింది. దీంతో విద్యార్థి 10జిపీఏ సాధించినట్లుగా మార్కుల మేమోను ఎస్ఎస్సి బోర్డు జారీ చేసింది. సూర్య గ్లోబల్ స్కూల్ విద్యార్థికి రి వెరిఫికేషన్ లో టెన్ జిపి రావడంతో విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు హరిచరణ్ రావు మౌనికరావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం, పీసీసీ సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రాధకిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. సత్యప్రసాద్

జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):





జిల్లా నూతన కలెక్టర్ గా ఆదివారం రోజున బి.సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో షేక్ యాస్మిన్ బాషా ను బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో బి. సత్య ప్రసాద్ ను ప్రభుత్వం నియమించింది. ఆదివారం రోజున బదిలీ పై వెళ్తున్న షేక్ యాస్మిన్ బాషా నుండి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కొత్త కలెక్టర్ కు పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు, రెవిన్యూ డివిజనల్ అధికారులు పి. మధుసూదన్, ఆనంద్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదగా కలిసిన జిల్లా వైద్యాధికారి



జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు): ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన జిల్లా వైద్యాధికారి డా. సమీయొద్దీన్. వెంట జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి, మురళి ఉన్నారు.

## వాణీ సాహిత్య పరిషత్తు, సిద్దిపేట పెందోట సాహిత్య పురస్కారాలు 2024

సిద్దిపేట జూన్ 16 (ప్రజామంటలు):

2024 సంవత్సర రాష్ట్ర స్థాయి పెందోట సాహిత్య పురస్కారాలు, బాల సాహిత్య పురస్కారాలు. ఫలితాలను వానిసాహిత్య పరిషత్ వారు ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 2023 లో ప్రచురించిన పుస్తకాలకు 2024 పెందోట సాహిత్య పురస్కారాలు మరియును అందజేశారు.

**పెందోట బాల సాహిత్య పురస్కారాల వివరాలు:**

కథ: నల్లబాటి రాఘవేంద్రరావు – స్వర్ణ శిఖరాలు, రాజమండ్రి, ఆం.ప్ర.
కవిత: పెనుగొండ బసవేశ్వర్ – ప్రశ్నను మింగిన కాలం , కరీంనగర్.
పద్యంబీ మాకినీడి సూర్య భాస్కర్ – రాధిక కృష్ణం, కాకినాడ, ఆం.ప్ర.
శతకం: అమ్మన చంద్రారెడ్డి – వీరాంజనేయ శతకం , సిద్దిపేట.

**బాల కథ :**

1) కె.వి లక్ష్మణరావు – టక్కరి ముసలి, విశాఖపట్నం, ఆం.ప్ర.
2) కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి – బంతిపూలు నల్గొండ.

బాల నవల : డా. హారిక చెరుకుపల్లి – వీటో, హైదరాబాద్.
సంపాదకులు: సయ్యద్ షఫీ – ఖమ్మం జిల్లా కథల పల్లకి, ఖమ్మం.
బాలల నాటిక: డాక్టర్ కాసర్ల నరేష్ రావు, జై విజ్ఞాన్, నిజామాబాద్.
వురిమళ్ళ (బోగోజు) సునంద – పంచదార చిలకలు, ఖమ్మం.
సంపాదకులు: డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, బాలగేయ సారస్వతము, కరీంనగర్.
బాల కవయిత్రి: కుమారి బండోజు శ్రావ్య– శ్రావ్య శతకము, సిద్దిపేట.
బాల రచయిత్రి కుమారి దేగల వైష్ణవి – చిన్నారి కథలు, తడపాకల్, నిజామాబాద్.
పెందోట సాహిత్య పురస్కారాలకై పంపిన ప్రతి ఒక్క పుస్తకం కూడా చాలా అద్భుతంగా బాగా ఉన్నాయి. 80 పుస్తకాలు రావడం జరిగింది.

## డగ్స్, గంజాయి వల్లే ఘాతుకాలు

నివాస ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి సీతక్క. కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. తక్షణ సహాయంగా ప్రభుత్వం తరుపున రెండున్నర లక్షల రూపాయాల చెక్కును అందచేసారు. మిల్లు యాజమాన్యం నుంచి రూ. ఐదు లక్షల పరిహారాన్ని ఇప్పించారు. ఆసిఫాబాద్, పెద్దపల్లి కలెక్టర్లలో మాట్లాడి బాధిత కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించడంతో పాటు, కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరక్కుండా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

# కొలువుల జాతర

**- సంక్షేమ శాఖల్లో 581 పోస్టులకు పచ్చజెండా**
**- వసతి గృహాల్లో 562 అధికారులు, పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులు ప్రకటన**
**- పరీక్షల షెడ్యూల్ విడుదల**
**- ఈ నెల 24 నుంచి 29వరకు నిర్వహణ**

హైదరాబాద్ (ప్రజా మంటలు):

సార్వత్రిక ఎన్నికల పూర్తి కావడంతో ఉద్యోగ నియామకాల్లో టీజీపీఎస్సీ దూకుడును పెంచింది. ఇటీవల గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు.. తాజాగా రాష్ట్రంలోని గురుకులాల్లో పలు పోస్టుల భర్తీకి పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళాశిశు సంక్షేమశాఖల పరిధిలోని వసతి గృహాల్లో 562 అధికారులు, పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులకు 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన పరీక్షలను జూన్ 24 నుంచి 29వరకు నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ప్రతి రోజు రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. కంప్యూటర్ ఆధారిత (అభీఖ)విధానంలో నిర్వహించే ఈ పరీక్షలు ప్రారంభం కావడానికి మూడు రోజుల ముందు నుంచి తమ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఇక పోస్టుల విషయానికి వస్తే.. అత్యధికంగా ఎస్సీ సంక్షేమశాఖ పరిధిలో 298 పోస్టులున్నాయి. బీసీ సంక్షేమశాఖలో గ్రేడ్–2 మొత్తం 140 పోస్టుల్లో ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 87, పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 14, ప్రీమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 26, పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 13 ఖాళీలు ఉన్నాయి.

ఖాళీలు ఇలా...

గిరిజన సంక్షేమ వసతిగృహ అధికారులు గ్రేడ్–1 – 5; గ్రేడ్–2 – 106 ఎస్సీ సంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్–2 (మహిళ) – 70; గ్రేడ్–2 (పురుషులు) – 228 బీసీ సంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్–2 – 140 దివ్యాంగుల సంక్షేమశాఖలో వార్డెన్ గ్రేడ్ –1 – 5; వార్డెన్ గ్రేడ్–2 – 3 దివ్యాంగుల సంక్షేమశాఖలో మాట్రన్ గ్రేడ్–1 – 3; మాట్రన్ గ్రేడ్–2 – 2 చిన్నారుల సంరక్షణ గృహాల్లో లేడీ సూపరింటెండెంట్లు – 19

## నీట్ అవకతవకలు నిజమే అయితే..

– ఎన్టీఏ అధికారులపై కఠిన చర్యలు తప్పవు
– ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టీకరణ

ఢిల్లీ (ప్రజా మంటలు): నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులైన ఎన్‌టీఏ అధికారులను ఉపేక్షించేది లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. నీట్ పరీక్షల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్, పరీక్షల నిర్వహణలో అధికారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సుప్రీంకోర్టు సూచనలకు అనుగుణంగా 1563 మంది అభ్యర్థులకు తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు.రెండు చోట్ల అక్రమాలు జరిగాయని గుర్తించామని, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ఎన్‌టీఏ ఉన్నతాధికారులు ఎవరైనా దోషులుగా తేలితే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోకతప్పదని తేల్చిచెప్పారు.ఎన్‌టీఏలో ప్రక్షాళన అవసరమని, ఈ దిశగా చర్యలు చేపడతామని, తప్పులు చేసినవారు చర్యల నుంచి తప్పించుకోలేని విధంగా కార్యాచరణకు దిగుతామని వెల్లడించారు. నీట్ యూజీ 2024లో గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థుల ముందు రెండు మార్గాలున్నాయని, ఈనెల 23న మళ్లీ పరీక్ష రాసి జూన్ 30 నాటికి నూతన స్కోర్ పొందడం లేదా గ్రేస్ మార్కులు లేకుండా గతంలో సాధించిన స్కోర్‌ను ఆమోదించాలని స్పష్టం చేశారు.

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

1.65 కేజీల గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.శంషాబాద్?లో జరుగుతున్న పలు చోట్ల అధికారులు తనిఖీలు చేశారు. ఇదే క్రమంలో ద్విచక్ర వాహనంపై బియాస్ గుప్తా అక్రమంగా గంజాయి చాక్లెట్ తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. తనిఖీల్లో భాగంగా పట్టుబడిన వ్యక్తితో పాటు గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీలో తీవ్రమైన నీటి కొరత..

## నీటి కోసం అల్లాడుతున్న జనం

దిల్లీకి మంచినీరు అందించే నీటి వనరుల్లో నిల్వలు తగ్గిపోవడమే దీనికి ప్రధాన కారణం. దీనికి తోడు దిల్లీ సహా ఉత్తర భారతంలోని అనేక ప్రాంతాల్లో ఎండలు తగ్గకపోవడం సమస్యను మరింత పెంచింది. వేసవి ముగిసి 15రోజులు కావస్తున్నా దిల్లీలో 45నుంచి 47డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో వర్షాలు లేక, నల్లానీరు రాక ప్రజలు చుక్కనీటి కోసం సతమతం కావాల్సిన దుస్థితి ఏర్పడింది. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా అవి అరకొరగానే ఉంటున్నాయి. వీధిలోకి నీటి ట్యాంకర్ వస్తే దాని చుట్టూ ఎగబడి నీటిని తీసుకుంటున్న దృశ్యాలు దిల్లీలో అనేకం. ఒక్క బకెట్ నీరు దొరికినా చాలు అన్నట్లు ప్రజలు ట్యాంకర్ల చుట్టూ చేరడం అక్కడి దీనస్థితికి అద్దం పడుతోంది.సుప్రీంకోర్టు ఆగ్రహం.. దిల్లీకి నీటిని ప్రధానంగా యమునా నది నుంచి తీసుకుని, శుద్ధి చేసిన తర్వాత సరఫరా చేస్తారు. అయితే యమునలో నీటి మట్టం గణనీయంగా పడిపోయింది. మ్యూనక్ కాలువ కూడా దిల్లీ నీటి అవసరాలను తీరుస్తోంది. వేసవి కావడంతో ఈ కాలువలో నీటి నిల్వలు తగ్గిపోయాయి. ఉన్న కొద్దిపాటి నీటిని కూడా ట్యాంకర్ మాఫియా అక్రమంగా తీసుకుంటోంది. ట్యాంకర్ మాఫియా ఆగడాలపై సుప్రీంకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మాఫియా నీటిని మింగేస్తోందని, దీన్ని అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకున్నారని దిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.బెంగళూరు, దిల్లీ లాంటి ప్రాంతాల్లో నీటి కొరతకు అనేక కారణాలు ఉన్నాయి. నీటికి ప్రధాన ఆధారమైన వర్షాలు కురవకపోవడం అందులో మొదటి కారణం. ఈ కారణంగా జలాశయాల్లో నీరు అడుగంటి ప్రజలకు తగినంత సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి మనుషులు చేసే లెక్కకు మిక్కిలి తప్పులు కూడా దీనికి తోడవుతున్నాయి. అడ్డూఅదుపూ లేకుండా భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడడంతో అవి అడుగంటాయి. ఎన్ని వేల అడుగులు తవ్వినా చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది.కొరవడిన అవగాహన.. పట్టణీకరణ, జనాభా పెరుగుదల మరో కారణం. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రజలు పెద్ద ఎత్తున నగరాలు, పట్టణాలకు వస్తూ ఉండడంతో వారి అవసరాలకు నీరు సరిపోక కొరత ఏర్పడుతోంది. పట్టణాల్లో నిర్మాణాల కోసం చెరువులు, కుంటలు వంటి నీటి వనరులను పూడ్చడంతో వాటి జాడ లేకుండా పోతోంది. ఉన్న కొద్ది పాటి జల వనరులు సైతం కలుషితంగా మారడంతో నగరాలు, పట్టణాల్లో నీటికి కొరత ఏర్పడుతోంది. నీటిని వృథా చేయడం, వర్షపు నీటిని పొదుపు చేయాలన్న విషయాలపై అవగాహన లేకపోవడం వల్ల కొరత ఏర్పడినపుడు అవసరాలు తీరే మార్గం కనిపించడం లేదు. ఐక్యరాజ్యసమితి నీటి అభివృద్ధి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 26శాతం ప్రజలు సురక్షిత తాగునీటికి దూరంగా ఉన్నారు. నీటి కొరత ఒక ప్రాంతానికి, దేశానికి పరిమితమైన సమస్య కాదు. ప్రపంచవ్యాప్తంగా 4వందల కోట్ల మంది ప్రజలు ఏడాదిలో ఒక రోజు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశాలు ఆర్థికంగానూ నష్టపోతాయని ప్రపంచ నీటి కొరత ముప్పు సంస్థ అట్లాస్ ఇటీవల హెచ్చరించింది. ప్రపంచ జీడీపీలో అది 31శాతం ఉంటుందని తెలిపింది. ఇందులో సగం వాటా భారత్, మెక్సికో, ఈజిప్టు, తుర్కియే నుంచే కోల్పోతుతందని తెలిపింది. ప్రపంచ జనాభాలో 18శాతం వాటా కల్గిన భారత్, నీటి వనరుల విషయంలో మాత్రం 4శాతానికే పరిమితమైంది. భారతదేశంలో సమకూరుతున్న నీటిలో 85శాతం నుంచి 90శాతం వ్యవసాయానికి, మిగతా నీరు పరిశ్రమలు, తాగునీరు, గృహ అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రపంచంలో వ్యవసాయానికి అత్యధిక నీరు వినియోగిస్తున్న దేశం భారతదేశమే. ఆహార ఉత్పత్తుల్లో అగ్రభాగంలో ఉన్న అమెరికా, చైనా, బ్రెజిల్ కంటే కూడా భారత్ ఎక్కువ నీటిని వ్యవసాయానికి వాడుతోంది. దేశంలో వ్యవసాయం కోసం వినియోగిస్తున్న నీటిలో 90శాతం బోరుబావుల తోడుతున్నారు. దీంతో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి.బెంగళూరు, దిల్లీ లాంటి అనుభవాలు దేశంలో తరచూ ఏర్పడుతున్నా నీటి సంరక్షణ విషయంలో ప్రభుత్వ యంత్రాంగాలు, ప్రజలు పాఠాలు నేర్చుకోని పరిస్థితి. విచ్చలవిడి వాడకం, చెరువులు, కుంటల ఆక్రమణ, నీటి కాలుష్యం సహా ఉన్న నీటిని పొదుపు చేయలేక సమస్యలను కొనితెచ్చుకుంటున్న పరిస్థితి. వాననీటిని ఒడిసి పట్టడం, ఇంకుడు గుంతలు అంటూ కార్యక్రమాలు చేపడుతున్నా అవి నామమాత్రంగానే ఉంటున్నాయి.వ్యవసాయంలో నీటి వాడకాన్ని తగ్గించడానికి బిందు సేద్యం, సాంకేతికత వంటి విధానాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని అవలంబించడం ద్వారా నీటి వినియోగాన్ని 45శాతం తగ్గించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు ఆదా చేసుకుని దిగుబడి పెంచుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా రైతులను ప్రోత్సహించేవారు లేకుండా పోయారు. అందువల్ల నీటి సంరక్షణ, పొదుపు విషయంలో తక్షణమే మేలుకోవాల్సిన అవసరం ఉంది. లేకుంటే దిల్లీ, బెంగళూరు లాంటి నీటి కొరత అనుభవం దేశంలోని మరిన్ని ప్రాంతాల్లో చవిచూడక తప్పదు.

## ఈవీఎం హ్యాకింగ్‌లపై కాంగ్రెస్ అనుమానాలు

బ్లాక్‌బాక్సులుగా మారాయని, వాటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై అనేక ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇఓలపై వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఈ మేరకు రాహుల్. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎలాన్ మస్క్ పోస్టును సైతం రాహుల్ ట్యాగ్ చేశారు. మరోవైపు, ఈవీఎంలపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలను కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తోసిపుచ్చారు. ఇఓల హ్యాకింగ్ పై ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ, ఎలాన్ మస్క్ చాలా తేలిగ్గా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కనెక్టివిటీ, బ్లూటూత్ వైఫై, ఇంటర్నెట్ లేకుండా హ్యాకింగ్ చేయడం అసంభవమని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. ఫ్యాక్టరీ ప్రోగ్రామ్ కంట్రోలర్లను ఎవరూ రీప్రోగ్రామ్ చేయలేరని స్పష్టం చేశారు. ఇఓలను తయారు చేయడం సహా సరిగ్గా ఉపయోగించడం ఎలాగో భారత్ నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. ఎలాన్ మస్క్‌కు అవసరమైతే శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. మూడు ఐఐటీలకు చెందిన నిష్ణాతులైన ప్రొఫెసర్ల బృందం ఈవీఎంలను ఆధునికీకరించిందని గుర్తుచేశారు. కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించిన సాంకేతిక నిపుణుల బృందం ఇఓలు సురక్షితమని స్పష్టం చేసినట్లు వెల్లడించారు. ప్రపంచంలో ఉన్న ఇఓలతో పోలిస్తే భారత్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ప్రత్యేకమైనవని ఐఐటీ బాంబేకు చెందిన ప్రొఫెసర్లు కూడా స్పష్టం చేస్తున్నారు. భారత ఇఓలకు ఇతర పరికరాలతో ఎలాంటి అనుసంధానం ఉండదని పేర్కొన్నారు. కరెంటు సరఫరా కూడా ఈవీఎంలకు ఉండదని, బ్యాటరీతోనే పనిచేస్తాయని గుర్తుచేశారు.

# కమిషన్‌ను కించపరుస్తారా!

సహకరించకపోతే అవినీతికి పాల్పడినట్లు అంగీకరించినట్టేనని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లపై వివరణ ఇవ్వాలని కెసిఆర్ కు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ నోటీసులు ఇచ్చారు. జూన్ 15లోపు కమిషన్ ముందు హాజరుకావాలని తెలిపింది. నిన్నటితో ఇచ్చిన గడువు ముగుస్తున్న క్రమంలో.. జస్టిస్ నరసింహారెడ్డిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కమిషన్ కు కెసిఆర్ 12 పేజీల లేఖ రాశారు. దీనిపై జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పవర్ కమిషన్ చైర్మన్ నరసింహారెడ్డిని వైదొలగమనడానికి కేసీఆర్ ఎవరని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థను కేసీఆర్ కించపరుస్తున్నారని మండిపడ్డారు. విచారణ ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలపై రూ.40వేల కోట్ల భారం పడిందని చెప్పారు. బొగ్గు లభ్యత ఉన్న రామగుండంలో కాదని దామరాచర్లలో థర్మల్ విద్యుత్ ప్లాంట్ ను ఎందుకు నిర్మించారని నిలదీశారు. సోలార్ పవర్ తో యూనిట్ రూ.3 విద్యుత్ లభిస్తుందని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ అసలు అవసరం లేదని జీవన్ రెడ్డి అన్నారు.

### తెలంగాణలో ఐదురోజులు వానలు..

సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ నెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

## కిక్ బాక్సింగ్ కోచింగ్‌లో ఉత్తీర్ణులైన వారికి జ్ఞాపికను అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



హసన్ పర్తి జూన్ 16 (ప్రజామంటలు):
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వేసవికాలం సందర్భంగా గత కొద్దిరోజుల నుండి కిక్ బాక్సింగ్ కోచ్ పార్ధసారధి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కిక్ బాక్సింగ్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కోచింగ్ లో ఉత్తీర్ణులైన వారికి జ్ఞాపికను అందజేసిన గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బాక్సింగ్ అనేది ఒక పోరాట క్రీడ మరియు ఒక యుద్ధ కళ దీనిలో ఇద్దరు వ్యక్తులు సాధారణంగా రక్షణ చేతి తొడుగులు మరియు హ్యాండ్ ర్యాప్‌లు మరియు మౌత్ గార్డ్లు వంటి ఇతర రక్షణ పరికరాలను ధరించి ఒకరిపై ఒకరు పంచ్‌లు విసురుకుంటారు. విద్యార్థి విద్యార్థినీలు వేసవి కాలంలో జల్సాలకు తిరగటం కాకుండా ఈ ఉచిత బాక్సింగ్ కోచింగ్ ఉపయోగించుకొని ఉత్తీర్ణులైన వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేసి రాష్ట్ర మరియు జాతీయ అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలో పాల్గొనేలా కష్టపడాలని ఎమ్మెల్యే గారు విద్యార్థి విద్యార్థి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, ఎంపీపీ కేతపాక సునీత, మాజీ సర్పంచ్ జోరిక పూలమ్మ, మాజీ జెడ్పిటిసి సారంగపాణి, ఎస్సీ సెల్ నాయకులు గొర్రె కిరణ్, శశికుమార్ మరియు హాసన్పర్తి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, బాక్సింగ్ కోచ్ పార్ధసారథి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అరుంధతి రాయ్ కి ఇచ్చిన నోటీస్ లను ఉపసంహరించుకోవాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి



జమ్మికుంట జూన్ 16 (ప్రజామంటలు):
గత 10 సంవత్సరాల క్రితం చేసిన వ్యాఖ్యలను బుచిగా చూపిస్తూ ఢిల్లీ లెఫ్టినెట్టు గవర్నర్ ఉపచట్టం క్రింద ఇచ్చిన నోటీస్ లు వెంటనే ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే మేధావి వర్గాన్ని కావాలని కుట్రపూరితంగా అణిచివేయలని బీజేపీ ఇలాంటి వేధింపులకు పాల్పడుతుందన్నారు. దేశంలో బిజెపి పాసిస్ట్ విధానాల వల్ల అభ్యుదయ బావాలు కల్గిన వ్యక్తులను నిర్బంధిస్తే దేశ అభివృద్ధికి నష్టం అన్నారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజానీకం నిరసిస్తూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అరుంధతి రాయ్ విచారణ అనుమతిని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ పెట్టుబడి సాయం ఎకరాకి ఇస్తానన్న రూ. 7500 కోసం రైతులు ఎదురుచూస్తున్నారని వెంటనే రైతులు అకౌంట్లో డబ్బులు వేయాలని అన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, గుట్టలకు రైతుబంధు వేయొద్దన్నారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలని, బ్యాంకులు రుణాల పేరుతో రైతులకు నోటీసులు ఇస్తూ వేధింపులు చేస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు ఇస్తానన్న రూ. 2500 ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనిప్రభుత్వన్నీ కోరారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అరులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ ఇంత స్థలం లేని నిరుపేదలకు 200 గజాలు స్థలం కేటాయించి, నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యూ.శ్రీనివాస్, సుంకరి సంపత్, జి. రాజేశం, డి. నరేష్ తరితరులు పాల్గొన్నారు.

### కోరపల్లి అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడిగా బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట జూన్ 16 (ప్రజామంటలు):



అఖిల భారత యాదవ సంఘ%శీ% అధ్యక్షులుగా బక్కతట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గిరవైన శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నల్లగాశ నరేష్ యాదవ్, కోశాధికారిగా గిరవేణ శ్రీనివాస్ యాదవ్, ప్రచార కార్యదర్శి కూకట్ల కుమార్, గిరవేణ సమ్మయ్య కార్యదర్శి గిరవేన కుమార్, గిరవేన కొమరయ్య, సంయుక్త కార్యదర్శిగా గిరవేనా అయిలయ్య, గిరవేన రంజిత్, సహాయక కార్యదర్శిగా ఉడుత శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు బక్కతట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈరోజు కుల పెద్ద మనిషిగా నన్ను ఎన్నుకోవడం జరిగింది. నా మీద నమ్మకంతో నాకు బాధ్యతను అప్పజెప్పిన నా కులస్తులకు, పెద్దలకు, చిన్నలకు అందరికీ నేను రుణపడి ఉంటాను. అందుబాటులో వుండుకుంటూ వారికి సహకరిస్తానని తెలుపుతున్నాను అన్నారు.

## దర్గా కమిటీ నూతన అధ్యక్షుడుగా ఎమ్మెస్ షరీఫ్

వేలేర్ జూన్ 16 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రంలోని జామా మజీద్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హజ్రత్ షేక్ ఫరీద్ (షకర్ గంజ్) బాబా దర్గా కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా రహమత్ షరీఫ్ ఉపాధ్యక్షుడిగా ఖాదర్ పాషా క్యాషియర్ ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా సలీం మాలిక్, సహాయ కార్యదర్శి చాంద్ పాషా, ఎస్.కె. పాషా మెయింటెనెన్స్ ఎలక్ట్రానిక్, గౌరవ సలదారుడు దుబాయ్ సలీం, గౌరవ సలహాదారులు మౌలానా, డైరెక్టర్లుగా షకీల్ అలీ బాబా ఇమ్రాన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు బాబు, అంకుశాలి, సత్తార్, యూసుఫ్, కుల పెద్దలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



హైదారాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):
రాష్ట్ర వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను కోరారు.
రైతుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేసే వ్యవసాయ శాఖ పేరులో రైతు సంక్షేమం అనే పేరును కూడా జోడించాలని చిన్నారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా పిలిచేవారని, అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖగా మాత్రమే మార్చారని, రైతు సంక్షేమం పేరు తొలగించారని చిన్నారెడ్డి గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ – రైతు సంక్షేమం శాఖగా అమలు చేస్తున్నారని చిన్నారెడ్డి తెలిపారు. రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని, అందులో భాగంగానే వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని చిన్నారెడ్డి కోరారు. వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేస్తే రైతులకు ఈ శాఖ తమ కోసం ఉన్నట్లుగా భావన కలుగుతుందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని చిన్నారెడ్డి కోరారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి



మల్లాపూర్ జూన్ 16 (ప్రజామంటలు):
మల్లాపూర్ మండల మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం లింగన్న 50 సంవత్సరాలు తండ్రి రాజన్న కుమ్మరి గత 15 సంవత్సరాలుగా మానసిక, కిడ్నీ సమస్యలతో బాధపడుతూ మానసికంగా ఆందోళనకు గురి చెంది జూన్ 13న గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం మెట్ పల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ 15 నాడు సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో చనిపోయినట్లు బంధువులు తెలిపారు. భార్య గంధం లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం అయినది ఎస్సై కిరణ్ కుమార్ అని తెలిపారు.

## నిరాశ్రయులకు దుస్తులు పంపిణి చేసిన 'స్కై ఫౌండేషన్'

హైదరాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):



మహానగరం హైదరాబాద్ లో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్' దుస్తులు అందించి ఆహారంగా అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, నీళ్ళ ప్యాకెట్స్ పంపిణి చేసారు. తమ అవసరాలను గుర్తించి దుస్తులు పంపిణి చేసినందుకు అనాథలు నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని సేవా సభ్యులు హరీష్ కుమార్, అఖిల్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## గుండె కుడివైపు ఉందని భార్యను వదిలేసిన భర్త



ఖమ్మం జూన్ 16 (ప్రజామంటలు): ఓ యువతిని పెళ్లాడిన వ్యక్తి ఆమెకు గుండె కుడి వైపు ఉందనే కారణంతో వదిలేశాడు. ఖమ్మంలోని జయనగర్‌కాలనీలో గంగాభవానీకి భాస్కరాచారితో 2018లో వివాహం జరిగింది. గుండె కుడి వైపు ఉందని, ఈ విషయం దాచి పెళ్లి చేశారని ఆమెను పుట్టింటికి పంపించి వేశారు. దీంతో కోర్టును ఆశ్రయించగా తీర్పు వచ్చే వరకు ప్రతి నెలా మనోవర్తి రూ.10 వేలు చెల్లించాలని ఆదేశించింది. మనోవర్తి డబ్బులు అడిగేందుకు వెళ్లిన గంగా భవానీపై అత్తామామలు దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో బాధితురాలు బోనకల్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## కోల శారద 'స్మారక ఎడ్లబండ్ల పోటీలు'

గొల్లపల్లి జూన్ 16 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన గత కొద్ది రోజుల క్రితం కోల శారద హఠాత్తుగా మరణించగా వారి జ్ఞాపకార్థంగా ఎడ్ల బండ్ల పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి భాష్మియా రూ. 5016, ద్వితీయ బహుమతి ఎల్లాల మల్లారెడ్డి రూ. 3016, తృతీయ బహుమతి బచ్చల శివ కృష్ణ రూ. 2016. రాపల్లి గ్రామస్తులు కీర్తిశేషులు శారద కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు



## సిటీలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



సికింద్రాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):
సిటీలో ఆదివారం ఇంటర్నేషనల్ ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్టింగ్ లు నిర్వహించిన కూతుళ్ళు, కుమారులు తమ, తమ తండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అఖిల భారత ముదిరాజ్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ఇంట్లో ఫాదర్స్ డే వేడుకలను నిర్వహించారు. పిల్లలు కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పద్మావతి ముదిరాజ్, అనిత, సాయి ప్రియ, మహేశ్, వైష్ణవి, హైకోర్టు న్యాయవాది శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## 10వ తరగతి పూర్వ విద్యార్థుల (2007-08) ఆత్మీయ సమ్మేళనం




గొల్లపల్లి జూన్ 16 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యఅభ్యసించిన సుమారు 30 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన్నారు విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణ సందడిగా ఏర్పడింది. ఆత్మీయ పలకరింపులు చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అందరు కలిసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.

### గాయత్రి పరివార్ శాఖ ఆధ్వర్యంలో గంగా మాత అవతరణ దినోత్సవం, గాయత్రీ మాత జయంతి దినోత్సవ వేడుకలు సామూహిక గాయత్రీ పంచ కుండ యజ్ఞము.

జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):



గాయత్రి పరివార్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీతా భవన్ లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఘనంగా గంగ మాత అవతరణ దినోత్సవం, మరియు గాయత్రీ మాత జయంతి దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు భక్తులు సాముహిక పంచ కుండి యజ్ఞము పూర్ణాహుతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గాయత్రి మంత్రం పఠించడం వలన అమ్మవారి కృప ఉంటుందని అలాగే యజ్ఞం చేయడం వలన పర్యావరణ ఎంతగానో ఉపయోగపడతాదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. యజ్ఞం అనంతం భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరివార్ శాఖ సభ్యులు వేముల రాంరెడ్డి, కటుకం అమర్నాథ్, కనపర్తి నాగభూషణం, నిత్యానందం స్థానిక భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బక్రీద్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే


జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):



పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, బక్రీద్ రోజున ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బిఆర్ఎస్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, నాయకులు ఆనంద్ రావు, ఖాజా హసీబ్ ఉద్దీన్, ఇథేమాద్ ఉల్ హక్, ఖాజా సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్, అదిల్ పటేల్, ఫరూక్, ఖుష్రో హాజరి, దుమాల రాజ్ కుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఫాదర్స్ డే సంబరాలు

జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నాయకులు దయాల శంకర్ కుమార్తె శ్రీ నిత్య మమత ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేక్ కట్ చేసి ఫాదర్స్ డే సంబరాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత, పీసీసీ సభ్యులు మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం, పీసీసీ సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆనందయ్య... పరమానందం

ఒక ఊరిలో ఆనందయ్య,పరమానందం అనే ఇద్దరు మంచి మిత్రులు ఉండేవారు. వారిలో ఆనందయ్య డబ్బు సంపాదించడంలో ఎక్కువ సంతోషాన్ని పొందేవాడు. పరమానందం తాను తక్కువ సంపాదించినప్పటికీ ,దాన్ని ఇతరులకు దానం చేయడంలో ఎక్కువ సంతోషం పొందేవాడు. వారికి ఇప్పటివరకు ఎటువంటి మాట రాలేదు.

అసలు వారి మధ్య ఇప్పటివరకు డబ్బుకు సంబంధించిన విషయాలు ఇంతవరకు రాలేదు. ఒకరోజు ఇద్దరూ కలిసి ఒక పెళ్ళికి వెళ్లారు .అక్కడున్న ఎవరో ఒక పెద్దాయన వీళ్ళని చూసి" మీరిద్దరూ కలిసి ఒక వ్యాపారం ఎందుకు చేయకూడదు?" అన్నారు.

అప్పటివరకు వాళ్ళకు రాని ఒక ఆలోచన అది. తర్వాత ఒక రోజు ఇద్దరూ" మనం కలిసి ఒక వ్యాపారం చేద్దాం "అనుకున్నారు.

ఆ ఊర్లో వాళ్ళిద్దరూ ఏది చేస్తే మంచిదా అని ఆలోచించసాగారు.అప్పుడు వాళ్లు ఆలోచించి ఆ ఊరిలో ఇప్పటివరకు ఎక్కడా హోటల్ లేదని, అది ప్రారంభిస్తే తప్పక లాభాలు వస్తాయని అనుకున్నారు. ఒక మంచి రోజు చూసుకుని ఆ ఊర్లో ఒక హోటల్ ప్రారంభించారు.అందులో డబ్బు విషయాలన్నీ ఆనందయ్య చూసుకునేవాడు.అందులో ఆహార పదార్థాల తయారీ,వాటి నాణ్యత ,వాటిని అందించడం వంటి పనులు పరమానందం చూసుకోవాలని అనుకున్నారు.

వీళ్ళు హోటల్ ప్రారంభించిన కొద్ది రోజులకు ఆనందయ్య దగ్గరకు అక్కడ పనిచేసేవారు ఒకరు వచ్చి .."అయ్యా !మీతో ఒక విషయం చెప్పాలి" అన్నారు. చెప్పమన్నాడు ఆనందయ్య. మన హోటల్లో ఒక ముసలాయన రోజు వచ్చి మూడు పూటలా తిని బిల్లు కట్టకుండా వెళ్ళిపోతున్నాడు. అదేమిటని ఒక రోజు నిలదీస్తే ఆయనను పరమానందయ్య గారు కట్టొద్దన్నారని చెప్పారు " అని అన్నాడు. నేను వెళ్లి వారిని అడగగా ,"అవును నేనే చెప్పాను "అన్నాడు. "మీరు వారిని ఈరోజు అడగండి.ఇలా రోజుకొకరు ఇలానే చేస్తే వ్యాపారం కాస్త దివాలా తీస్తుంది" అన్నాడు మెల్లగా.


ఆ మాటలకు ఆలోచనలో పడ్డాడు ఆనందయ్య. పరమానందం రాగానే విషయాన్ని సూటిగా అడిగాడు.అందుకు పరమానందం "ఆ వ్యక్తికి నా అన్న వారు ఎవరూ లేరు ,వయసు మీద పడింది. "అలాంటివారికి మనం దానం చేస్తే బాగుంటుంది అనిపించి అలా చేశాను" అన్నాడు.

దానిపై వారిద్దరి మధ్య మాట మాట పెరిగింది.తాను చెప్పేది




**కథల రచయితలకు ఆహ్వానం**

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com



సరైనది అంటే, కాదు తన మాటే సరి అని మరొకరు పట్టు పట్టి వాదులాటకు దిగారు. ఇంతలో అక్కడికి వచ్చారు రామయ్య తాత.

ఆయన అంటే వారికి చాలా గౌరవం." ఏమైందని అడిగాడు తాత" ఇద్దరూ వారి వారి వాదనలను వినిపించారు."చూడు ఆనందయ్య! నువ్వు సెలయేర్లను చూస్తావు కదా!" కొత్తనీరు వచ్చినప్పుడు పాత నీరు నిలబడుతుందా?'' అన్నాడు ."లేదు అన్నాడు". ఆనందయ్య అదే మరి! సంపాదన వచ్చేకొద్దీ దానం కూడా చేస్తూ ఉండాలి. అప్పుడే సంపాదన నిలబడుతుంది అన్నాడు రామయ్య "అలానే అంటూ తల ఊపాడు ఆనందయ్య.

" చూడు పరమానందం, కొండలైనా కూర్చుని తింటే కరిగిపోతాయి. ఇంకొక్కటి ఏమిటంటే ఒక్కొక్కసారి దానాలలో అపాత్ర దానం కూడా చెడ్డది. మితిమీరి దానాలు చేయకూడదు తెలుసుగా? "అన్నాడు. అర్థమైందని అన్నాడు పరమానందం. ఇద్దరూ అప్పటి నుంచి తమ స్నేహానికి ఎటువంటి ఆటంకం రాకుండా వ్యాపారం చేయడం ప్రారంభించారు.

**- సింగంపల్లి శేష సాయి కుమార్**
**రాజంపేట,8639635907**

## కవిత్వం

### బడిగంటలు మ్రోగే వేళ

బడి గంటలు మ్రోగే వేళ
మది అంబరమయ్యింది/
గది తలుపులు తెరిచే వేళ
తెగ సంబర పడుతోంది/
బడి గంటలు మ్రోగే వేళ మది
అంబరమయ్యింది/
గది తలుపులు తెరిచే వేళ తెగ
సంబర పడుతోంది/
గురుదేవుని చూడగ
మీరొస్తే/బడి మాదని
మురియగ మేమొస్తే/
అది చదువుకు శ్రీకారం/
బడి గంటలు మ్రోగే వేళ
మది అంబరమయ్యింది/
గది తలుపులు తెరిచే వేళ
తెగ సంబర పడుతోంది

చరణం:1
అమ్మ పైట కొంగు వెంట
పిల్లలంతా తరలి వచ్చిరంటా../
ఆ పిల్లలతో బడి అంతా నిత్యం
కళ కళలాడె నంట/
మా నమ్మకం మీరే నిలపాలీ
నిలపాలి.../
మా బిడ్డల భవిత మీరే కావాలి
కావాలి/
పిల్లల మదిలో నిలిచి పోవాలి
పోవాలీ/
గురుశిష్యుల అనుబంధం
పెరగాలి పెరగాలి/
శిష్యుల ఘనతకు మూలం
గురువై/
గురువు ప్రతిభకు కారణం
శిష్యులై../
గురువులను మరువకుండా
ఎల్లప్పుడూ ఉండాలి/
గురువుకు తగ్గా శిష్యులు అని
నిరూపించాలి/
బడి గంటలు మ్రోగే వేళ మది
అంబరమయ్యింది/
గది తలుపులు తెరిచే వేళ
తెగ సంబర పడుతోంది

చరణం:2
శాస్త్రీయతకు పట్టం కట్టాలీ
కట్టాలి/
శిష్యుల ప్రతిభకు పదును
పెట్టాలి పెట్టాలి పెట్టాలి../
బంగరు భవితకు బాటలు
వేయాలి వేయాలి/
మా చిరునామా మీరే కావాలి
కావాలి కావాలి/
నీతికి నిలువుటద్దాలు మీరై
/అమ్మానాన్నల ఆశలు మీరై /
కన్నవాళ్ళ కన్నీళ్లే తుడిచి
ఆదరించాలి/
చెరగని మీ అడుగులలో
మేము పయనించాలి

-పేరడీ రచన :
గుండాల నరేంద్ర బాబు,
-రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ
పురస్కార గ్రహీత"
, నెల్లూరు, 9493235992

## విద్యుత్ ఒప్పందంలో కుంభకోణం జరగలేదు

**- కమిషన్‌ది పక్షపాత ధోరణి**

**- విచారణ పూర్తికాకముందే తీర్పు ఎలా ఇస్తారు?**

**- కమిషన్ బాధ్యతల నుంచి జస్టిస్ నరసింహారెడ్డి వైదొలుగుతారని ఆశిస్తున్నాం**

**- విద్యుత్ కొనుగోళ్ల అంశంపై అప్పుడే కాంగ్రెస్, భాజపా నేతలకు అసెంబ్లీలో సమాధామిచ్చాం**

**- నిస్పక్షపాతంగానే కొనుగోళ్లు చేశాం**

**- ఎలాంటి విచారణకైనా సిద్ధం: జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్ (ప్రజామంటలు):
అసంబద్ధమైన విచారణ కమిషన్ బాధ్యతల నుంచి జస్టిస్ నరసింహారెడ్డి వైదొలుగుతారని తాము భావిస్తున్నట్లు మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ వాదిగా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిపై



సంపూర్ణ గౌరవం ఉందని.. కానీ, ఆయన కమిషన్ చైర్మన్‌గా మారాక అభిప్రాయాలు మారాయని వ్యాఖ్యానించారు. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై తాము అధికారంలో ఉన్నప్పుడే కాంగ్రెస్, భాజపా నేతలకు అసెంబ్లీలో సమాధానం ఇచ్చామని, ఈఆర్సీ ముందు కాంగ్రెస్, భాజపా నేతలు తమ వాదనలు వినిపించారని పేర్కొన్నారు. ఏ విచారణకైనా సిద్ధమని సవాల్ చేశామన్న జగదీశ్ రెడ్డి.. కమిషన్ పాత్రపై భారాస అధినేత కేసీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారని అన్నారు. విచారణ చేసే అర్హత కమిషన్ చైర్మన్ కోల్పోయారని కేసీఆర్ లేఖ రాసినట్లు తెలిపారు."ఇచ్చిన గడువు ప్రకారం మేం సమాధానం ఇద్దామని అనుకున్నాం. కానీ.. కాంగ్రెస్, భాజపా నేతల అభిప్రాయాలను జస్టిస్ నరసింహారెడ్డి మీడియా సమావేశంలో చెప్పారు. విచారణ పూర్తి కాకముందే తీర్పు ఎలా చెప్తారు? ఉమ్మడి రాష్ట్రంలో అనేక కమిషన్లు రద్దు అయ్యాయి. ఈఆర్సీ స్వతంత్ర కమిషన్.. అది ఇచ్చిన తీర్పు ఫైనల్ అవుతుంది కానీ, కమిషన్ ఇచ్చిన తీర్పు ఫైనల్ కాదు. 15వ తేదీ వరకు కేసీఆర్‌కు సమయం ఇచ్చి 11వ తేదీన జస్టిస్ నరసింహారెడ్డి మీడియా సమావేశం ఎలా ఏర్పాటు చేశారు?తెలంగాణ సమాజానికి నిజాలు చెప్పడానికి కేసీఆర్ లేఖ రాశారు.ఛత్తీస్‌గఢ్‌లో విద్యుత్ ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్స్ నిర్మాణం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోనే ఒప్పందం చేసుకున్నాం. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో బహిరంగంగా విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నాం. కమిషన్ ఏర్పాటు కుట్రపూరితంగా జరిగింది. కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతో మేం ఒప్పందం చేసుకున్నాం. ఏమైనా అవినీతి జరిగితే కేంద్రమే నిజానిజాలు బయటపెట్టాలి. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువ రేటుకు విద్యుత్ కొన్నాయి. తెలంగాణ మాత్రం రూ.3.90లకు విద్యుత్ కొనుగోలు చేసింది. కేసీఆర్ వివరణ తీసుకున్నాక ఛత్తీస్‌గఢ్ వాళ్లను పిలిస్తే బాగుండేది. దేశంలో ఏ కమిషన్ మధ్యలో లీకులు ఇవ్వలేదు. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం. రామగుండం, భూపాలపల్లి, కొత్తగూడెం, విజయవాడ, ఆర్టీపీసీలో సబ్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారానే విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. పారదర్శకతతోనే ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఈఎల్‌కు భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణాలను అప్పగించాం"అని జగదీశ్ రెడ్డి వివరించారు.

# 'నీట్ పై సమగ్ర విచారణ జరపండి

**- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్రం**

**- పరీక్షా పే చర్చ నిర్వహించే ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు..**

**- నీట్ వ్యవహారంపై స్పందించాలి**

**- ఎన్డీఏ ప్రభుత్వానికి కేటిఆర్ బహిరంగ లేఖ**

**- బాధ్యులను శిక్షించాలని డిమాండ్**

హైదరాబాద్ (ప్రజామంటలు):
కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మండిపడ్డారు. ఓవైపు బీహార్ లో 30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్ పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోడీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు... ప్రతీసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు, లక్షలాదిమంది తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం ఎన్నోరకాల అనుమానాలకు తావిస్తోందని ధ్వజమెత్తారు. అందులో కూడా ఒకే సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే.. పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందన్నారు. ఒక్క మార్కు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. అలాంటిది.. ఇంత ఒకే సెంటర్ లో ఇంతమంది విద్యార్థులకు పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అలాగే ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించటం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు.. అసలు ఈ వ్యవహారం బయటకు రాగానే పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించాల్సిన కేంద్రం ప్రభుత్వం ఎందుకు ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని నిలదీశారు. పైగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. లక్షల మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించలేదని, పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టులో కేసు వేసినా ఒక్క వివరణ కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కూడా కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చాలా చిత్రమైన సమాధానాలు చెప్పిందన్నారు. ఈ ఏడాది 1563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు చెబుతోందని, అసలు నీట్ లాంటి ఎగ్జామ్ లకు గ్రేస్ మార్కులు కలిపే విధానమే లేదని, అయినప్పటికీ ఎందుకిలా చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 1563 మంది విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మార్కులు ఇచ్చారో.... దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. +4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్ లో సాధ్యం కాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావటం కూడా మొత్తం గ్రేస్ మార్కుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ మొత్తం అంశం వివాదం కావటంతో ఇప్పుడు ఎన్టీఏ 1563 మందికి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చామని వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిందన్నారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఉన్న ర్యాకింగ్ నే జత చేస్తామని పూటకో మాట మాట్లాడుతోందని మండిపడ్డారు.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానాతంటాలు పడుతున్నారని మండిపడ్డారు. ఒక్క గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. దీనికి బలం చేకూరే విధంగా గుజరాత్, బీహార్ లో పోలీసులు నీట్ లో అవకతవకలు పాల్పడిన కొంతమందిని అరెస్ట్ చేశారని, వరుసగా బయటపడుతున్న వివాదస్పద వ్యవహారాల కారణంగా నీట్ ఎగ్జామ్ తీరుపై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అనుమానాలు బలపడుతున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్ ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారని, నీట్ లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు



మన రాష్ట్ర ఎంపీలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలు ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇంత జరగుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాల్సిన అవసరముంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన ఈ అంశంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వెంటనే ప్రధాని దీనిపై స్పందించి మొత్తం అవకతవకలకు బాధ్యులెవరన్నది దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.. నీట్ లో జరిగిన అవకతవకల కారణంగా నష్టపోయిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, వారికి న్యాయం చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందులో ఎన్టీఏ ఔం - పాత్ర పై అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వారితోపాటు.. అక్రమంగా లబ్ధిపొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.. అత్యంత ప్రతిష్టాత్మక నీట్ ఎగ్జామ్ మాత్రమే కాదు... దేశంలోని ఎన్నో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎన్టీఏ ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజాగా బయటపడ్డ వివాదస్పద అంశాల కారణంగా ఎన్టీఏ పై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.. నీట్ లో అక్రమాల కారణంగా కష్టపడి చదివిన మన విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా అసలు ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టంచేశారు.